**ఏడవ భారత్-జపాన్ మేరీటైమ్ అఫైర్స్ డైలాగ్ (ఏప్రిల్ 02, 2025)**

ఏప్రిల్ 02, 2025

7వ భారత్-జపాన్ సముద్ర వ్యవహారాల సమావేశం జపాన్ లోని టోక్యోలో ఏప్రిల్ 02, 2025 న జరిగింది. భారతదేశ ప్రతినిధి బృందానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా వ్యవహారాలు) మూయిపుయి సయావి నేతృత్వం వహించారు మరియు జపాన్ బృందానికి ఆసియన్ మరియు ఓషియనన్ వ్యవహారాల బ్యూరో డెప్యూటీ డైరెక్టర్-జనరల్/డెప్యూటీ అసిస్టెంట్ మినిష్టర్ శ్రీ కాశివబర యుటాక నేతృత్వం వహించారు.

2. సమ్మిళిత వృద్ధికి మరియు ప్రపంచ శ్రేయస్సుకు అనుకూలమైన సురక్షితమైన సముద్ర వాతావరణాన్ని కొనసాగించే మార్గాలపై ఇరుపక్షాలు చర్చించాయి. సముద్ర రంగంలో కొనసాగుతున్న సహకార కార్యక్రమాలు, సమగ్ర సముద్ర భద్రత కోసం అంతర్జాతీయ మరియు ప్రాంతీయ వ్యవస్థలను బలోపేతం చేసే మార్గాలను వారు సమీక్షించారు. సముద్ర డొమైన్ అవగాహన, చట్టవిరుద్ధమైన సముద్ర కార్యకలాపాలను ఎదుర్కోవడం (IMA), సామర్థ్యం అభివృద్ధి మరియు సామర్థ్యం పెంపుదల కార్యకలాపాల వంటి రంగాలలో తమ ఉమ్మడి ప్రయత్నాలను బలోపేతం చేయడానికి వారు అంగీకరించారు.

3. ఇరు దేశాలకు అనుకూలమైన తేదీన తదుపరి రౌండ్ సంభాషణను నిర్వహించడానికి అంగీకరించబడింది.

న్యూఢిల్లీ
ఏప్రిల్ 02, 2025